ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 07.05.2024 సమయం 20.00 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత్, పాకిస్తాన్ ఉద్రిక్తతల మధ్య కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశాలతో ఈ సాయంత్రం దేశ వ్యాప్తంగా ఆపరేషన్ అభ్యాస్ పేరుతో 244 చోట్ల సివిల్ మాక్ డ్రిల్ నిర్వహించారు.

2. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత సైన్యం కొత్త చరిత్రను లిఖించిందని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు.

3. దేశంలో ప్రస్తుత భద్రతా వాతావరణంపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈరోజు సరిహద్దు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, డిజిపిలతో సమావేశమయ్యారు.

4. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం రేపు ఉదయం 11 గంటలకు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసింది.

5. ఉగ్రవాదులపై ఆపరేషన్ సిందూర్ ను చేపట్టిన భారత్ కు పలు ప్రపంచ దేశాలు సంఘీభావం ప్రకటించాయి.

**DRILL:**

భారత్, పాకిస్తాన్ ఉద్రిక్తతల మధ్య కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశాలతో ఈ సాయంత్రం దేశ వ్యాప్తంగా ఆపరేషన్ అభ్యాస్ పేరుతో 244 చోట్ల సివిల్ మాక్ డ్రిల్ నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లో NDRF, రక్షణ, అగ్నిమాపక సిబ్బందితో పాటు వివిధ విభాగాల అధికారులు పాల్గొని అత్యవసర సమయాల్లోను, వైమానిక దాడుల సమయాల్లోను తీసుకోవలసిన జాగ్రత్తల

గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. రక్షణ, భద్రతా చర్యలను ప్రత్యక్షంగా చూపించారు. తెలంగాణ రాజదాని హైదరాబాద్ లో నాలుగు ప్రదేశాలలో నిర్వహించిన సివిల్ మాక్ డ్రిల్ కు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. సాయంత్రం 4 గంటల ప్రాంతంలో సైరన్ మోగించి మాక్ డ్రిల్ చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నంలో రెండు చోట్ల మాక్ డ్రిల్ నిర్వహించారు. రెండు నిమిషాలు సైరన్ తో ఈ డ్రిల్ ప్రారంభమైంది.

**DESK**

**NEW RAJNATH - OPERATION SINDOOR**

ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత సాయుధ దళాలు తమ ధైర్య సాహసాలు ప్రదర్శించడం ద్వారా చరిత్ర సృష్టించాయని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు. ఈ సందర్భంగా సాయుధ బలగాలు ఖచ్చితత్వం, అప్రమత్తత, సున్నితత్వంతో వ్యవహరించాయని, ప్రణాళిక బద్దమైన వ్యూహంతో నిర్దేషించిన లక్ష్యాలను ధ్వంసం చేశాయని అన్నారు.  న్యూఢిల్లీలో ఆరు రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల్లో 50 సరిహద్దు రహదారుల సంస్థ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల ప్రారంభోత్సవంలో మాట్లాడుతూ రాజ్ నాథ్ సింగ్... ఆపరేషన్ సిందూర్ సమయంలో పౌరులకు ఎటువంటి నష్టం జరగకుండా సాయుధ దళాలు సున్నితత్వం ప్రదర్శించాయని అన్నారు. ఆపరేషన్ సిందూర్ నిర్వహించడానికి భారతదేశం - స్పందించే హక్కును ఉపయోగించుకుందని, ఈ చర్య ఆలోచనాత్మకంగా ఒక క్రమ పద్ధతిలో ప్రారంభించారని రాజ్ నాథ్ సింగ్ అన్నారు.

**సౌండ్ బైట్ ... రాజ్ నాథ్ సింగ్**

**NSD**

**REV EVE SHAH - CM'S MEETING**

ఆపరేషన్ సిందూర్ తర్వాత కేంద్రం హోం మంత్రి అమిత్ షా ఈరోజు సరిహద్దు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, డిజిపిలు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో సమావేశమయ్యారు.

జమ్మూ కశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, బీహార్, సిక్కిం, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రులు, లద్దాఖ్, జమ్మూ కశ్మీర్ - లెఫ్ట్ నెంట్ గవర్నర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

**NSD**

**PM-CABINET:**

ఆపరేషన్ సిందూర్ పేరుతో సైనిక చర్యను విజయవంతం చేసినందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ సాయుధ బలగాలను శ్లాఘించారు. ఈరోజు కొత్త ఢిల్లీలో క్యాబినెట్ సమావేశంలో నరేంద్రమోదీ ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయిందని చెప్పారు. పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా ఈ చర్య తీసుకున్నామని చెప్పారు. ఈ సమావేశంలో కేంద్ర మంత్రులు ప్రధానమంత్రిని అభినందించారు. ఇలా ఉండగా, ఆపరేషన్ సిందూర్ నేపధ్యంలో రేపు 11 గంటలకు ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తుంది. ఈ సమావేశంలో ప్రభుత్వం చేపట్టిన సైనిక చర్య గురించి వివిధ రాజకీయ పార్టీలకు వివరిస్తారు.

**NSD**

**MODI-PREZ:**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ మధ్యాహ్నం రాష్ట్రపతి ద్రౌపది ముర్ముని కలుసుకుని ఆపరేషన్ సిందూర్ గురించి వివరించారు. పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని ఉగ్రవాద స్థావరాలపై మన దేశం మెరుపుదాడులు జరిపాక ఈ సమావేశం జరిగింది.

**NSD**

**BREAK**

ఆకాశవాణి జాతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

**ADD AIR STRIKE-WORLD REACTIONS**

ఉగ్రవాదులపై ఆపరేషన్ సిందూర్ చేపట్టిన భారత్ కు ప్రపంచ దేశాలు మద్దతు పలికాయి. పాకిస్తాన్, పాక్ ఆక్రమిత జమ్మూ కశ్మీర్ లోనూ 9 ఉగ్రవాద స్థావరాలపై భారత్ ఆపరేషన్ సిందూర్ పేరుతో జరిపిన దాడికి ఇజ్రాయెల్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. భారత్ కు ఆత్మ రక్షణ హక్కు ఉందని, అమాయకులపై హేయమైన నేరాలకు పాల్పడుతున్న తమకు తలదాచుకునేందుకు ఎక్కడా స్థానం లేదనే విషయాన్ని ఉగ్రవాదులు తెలుసుకోవాలని, భారత్ లోని ఇజ్రాయెల్ రాయబారి ర్యూవెన్ అజార్ స్పష్టం చేశారు. ఉగ్రవాద దాడులను రష్యా ఉపేక్షించదని, అది ఏ రూపంలో ఉన్న రూపు మాపడానికి అంతర్జాతీయ సహకారాన్ని స్వాగతిస్తుందని రష్యా విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి మరియా జకోరవా అన్నారు. భారత్, పాకిస్తాన్ దేశాలు సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేసిన జపాన్ విదేశాంగ మంత్రి ఇవాయ తకేషీ – ఉగ్రవాదానికి తమ దేశం పూర్తి వ్యతిరేకమని స్పష్టం చేశారు. భారత్, పాకిస్తాన్ దేశాలతో జర్మనీ సంభాషణ జరుపుతోందని, పరిస్థితిని గమనిస్తున్నామని, రెండు దేశాలు శాంతిని పాటించాలని జర్మనీ విదేశాంగ కార్యాలయం విజ్ఞప్తి చేసింది. ఖతార్ ప్రధానమంత్రి షేక్ మహ్మద్ బిన్ అబ్దుల్లా రహమాన్ బిన్ జెస్సీమ్ అల్ తనీ భారత విదేశాంగ మంత్రి జైశంకర్ తో మాట్లాడుతూ... శాంతియుత మార్గాలలో సమస్య పరిష్కారానికి సహకరించడానికి దోహా నిబద్ధతతో ఉందని చెప్పారు.

**NSD**

**AIR STRIKE-WORLD REACTIONS**

ప్రత్యక్ష చర్చలు ద్వారా, దౌత్య మార్గాల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని భారత్, పాక్ దేశాలకు బ్రిటన్ విజ్ఞప్తి చేసింది. ప్రాంతీయ సుస్థిరత్వానికి, పౌరుల రక్షణకు ఉభయ దేశాలు తక్షణం కృషి చేయాలని కోరింది.

**NSD**

**REV JAISHANKAR – QATAR**

ఆపరేషన్ సిందూర్ కింద సీమాంతర ఉగ్రవాదాన్ని అణిచివేయడంలో భారత్ ధృడ సంకల్పం గురించి విదేశాంగ మంత్రి డాక్టర్ జైశంకర్ స్పెయిన్, జర్మనీ, ఫ్రాన్స్, జపాన్ లతో సహా పలు దేశాల విదేశాంగ మంత్రులతో మాట్లాడారు. ఫ్రాన్స్ విదేశాంగ మంత్రి జీన్ నోయల్ బరోట్, జర్మనీ విదేశాంగ మంత్రి జో వడేఫుల్ తో సంయుక్త టెలి కాన్ఫరెన్స్ సందర్భంగా జైశంకర్ మాట్లాడుతూ.. పహల్గామ్ ఉగ్రదాడి నేపధ్యంలో వారి సంఘీభావానికి, మద్దతుకు కృతజ్ఞతలు తెలిపారు. ఖతార్ విదేశాంగ మంత్రి మహ్మద్ బీన్ అహ్మద్ రహమాన్ బిన్ జస్సీమ్ అల్ తనీతో కూడా ఆయన మాట్లాడారు. స్పానిష్ విదేశాంగ మంత్రి జోష్ మాన్యువల్ అల్బరేస్ తో మాట్లాడిన సందర్భంగా సీమాంతర ఉగ్రవాదంపై భారత్ తిరుగులేని స్పందని గురించి డాక్టర్ జైశంకర్ వివరించారు. జపాన్ విదేశాంగ మంత్రి తకేషీ ఇవాయతో కూడా డాక్టర్ జైశంకర్ చర్చలు జరిపారు. ఇలా ఉండగా, ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత, తాత్కాలిక సభ్య దేశాలు, దౌత్యవేత్తలకు ఆపరేషన్ సిందూర్ గురించి విదేశాంగ శాఖ వివరించింది.

**NSD**

**NIA- PAHALGAM**

పహల్గామ్ ఉగ్రవాద దాడికి సంబంధించి మరింత సమాచారం, ఫోటోలు, వీడియోలు ఉంటే వెంటనే తమతో పంచుకోవాలని జాతీయ భద్రతా సంస్థ NIA టూరిస్టులకు, సందర్శకులకు, స్థానిక ప్రజలకు విజ్ఞప్తి చేసింది. అటువంటి వారంతా 96 54 95 88 16 మొబైల్ నంబర్ పైనా లేదా 011 - 24 36 88 00 ల్యాండ్ లైన్ కు గాని ఫోన్ చేయవచ్చని NIA సూచించింది. ఇప్పటికే పహల్గామ్ ఉగ్రవాద దాడికి సంబంధించి గణనీయ సంఖ్యలో ఫోటోలు, వీడియోలు తమకు అందాయని, వాటిని పరిశీలిస్తున్నామని తెలిపింది. అయినప్పటికీ ఇంకా ప్రయోజనకరమైన సమాచారం ఏమైనా ఉంటుందన్న సమాచారంతో ఈ విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపింది. కాగా, NIA బృందాలు ఇప్పటికే పహల్గామ్ వద్ద బస చేసి ఘటన స్థలంలో సాక్ష్యాలు సేకరించడంతో పాటు కొందరు సాక్ష్యులను కూడా ప్రశ్నిస్తోంది.

**NSD**

**LOC-FIRING**

జమ్మూ కశ్మీర్ లోని పూంచ్, టంగ్దర్ పౌర ప్రాంతాల్లో పాకిస్తాన్ సైనికులు నిన్న రాత్రి నుంచి కాల్పులు జరుపుతున్నారు. 15 మంది పౌరులు మరణించినట్లు, 43 మంది గాయపడినట్లు రక్షణ వర్గాలు తెలిపాయి.

**NSD**

**చత్తీస్ గడ్ ఎస్ కౌంటర్**

చత్తీస్ గడ్ లో భద్రతా దళాలతో జరిగిన ఎదురుకాల్పుల్లో 22 మంది మావోయిస్యులు మరణించారు. బీజాపూర్ జిల్లాలోని కర్రగుట్ట కొండపై ఈ ఉదయం ఎన్ కౌంటర్ ప్రారంభమైంది. CRPF, డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్, స్పెషల్ టాస్క్ ఫోర్స్, పోలీసులు ఈ ఎన్ కౌంటర్ లో పాల్గొన్నారు. ఇంత వరకు 22 మంది మావోయిస్టుల మృతదేహాలను వెలికితీశారు. ఆ ప్రాంతంలో మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

ఎన్ ఎస్ డి

**ఎండ్**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. రేపు ఉదయం 7 గంటల 05 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

**SANJIO EP-I**
**07.05.2025**
**NEW RAJNATH - OPERATION SINDOOR**

Defence Minister Rajnath Singh today said that Indian Armed Forces have scripted history by displaying their valour and courage during Operation Sindoor. He said, the armed forces acted with precision, alertness and sensitivity under the operation and destroyed the set target as per the planned strategy. Mr Singh said this while speaking at the inauguration of 50 Border Road Organisation infrastructure projects across

six  States and two Union Territories in New Delhi. The Minister also said that the armed forces have shown sensitivity by ensuring that no civilian population is affected during the operation.

**(BYTE - RAJNATH SINGH)**

Mr Singh said, India has exercised its Right to respond for conducting Operation Sindoor and the action was initiated in a very thoughtful and measured manner. He said, the operation sindoor was launched to eliminate terrorists and their nefarious design and this action was limited to their camps and other infrastructure. The Minister said, under the leadership of Prime Minister Narendra Modi, the country's armed forces have given a befitting reply by destroying the terrorists camps.

**Our correspondent reports that 50 infrastructure projects worth 1,879 crore rupees across 6 States and 2 Union Territories including Jammu and Kashmir, Ladakh, Sikkim, Mizoram, Arunachal Pradesh, West Bengal and Rajasthan, were also inaugurated on the occasion. These projects include 17 roads, 30 bridges and 3 other works.** **<><>**

**PALLAVI/PHONE/DIPENDRA/1746**

**SANJIO** **EP-I**

**07.05.2025**

**REV EVE SHAH - CM'S MEETING**

Union Home Minister Amit Shah today **chaired a** meeting with Chief Ministers, DGPs and Chief Secretaries of border states **after Operation Sindoor**. The Chief Ministers of Jammu and Kashmir, Punjab, Rajasthan, Gujarat, Uttarakhand, Uttar Pradesh, Bihar, Sikkim, West Bengal and the Lieutenant Governors of Ladakh and Jammu and Kashmir **participated** in the meeting.

**<><>DIWAKER/DIPENDRA/1749**

**SANJIO** **EP-I  I**

**07.05.2025**

**AIR STRIKE-WORLD REACTIONS**

The world community has shown solidarity with India after the Indian Armed Forces carried out 'Operation Sindoor' against nine terror targets in Pakistan and Pakistan-occupied Jammu & Kashmir.

**Israel** has extended its support to India's right to defend itself from

terrorism. The Ambassador of Israel to India, Reuven Azar, posted on X that Israel supports India's right to self-defence, and terrorists should know there is no place to hide from their heinous crimes against the innocent.

**Russian** Foreign Ministry Spokesperson Maria Zakharova stated that Russia resolutely condemns acts of terrorism, opposes all manifestations of it, and emphasizes the need for global cooperation to effectively combat this evil.

**Japanese** Foreign Minister Iwaya Takeshi, while reaffirming Japan's firm stance against terrorism, urged both countries to exercise restraint.

**Germany's** Foreign Office issued a statement on X calling for calm. It said that Germany is in contact with both India and Pakistan and is monitoring the situation closely.

**Qatar's** Prime Minister, Sheikh Mohammed bin Abdulrahman bin Jassim Al Thani, spoke with Foreign Minister, Subrahmanyam Jaishankar, and reaffirmed Doha's commitment to helping find a concerted solution through dialogue and peaceful means.

**US** President Donald Trump expressed hope that the tension ends soon.

**<><><> IANS/NET/GK/1656 HRS**

**SANJIO EP-I I**
**07.05.2025**

**ADD AIR STRIKE-WORLD REACTIONS**

UK has urged India and Pakistan to show restraint and engage in direct dialogue to find a swift, diplomatic path forward. In a statement, UK Foreign Secretary David Lammy said UK was clear in its condemnation of the horrific terrorist attack in Pahalgam last month. He said all sides need to work urgently to see regional stability restored and ensure protection of civilians.

**<><>Suparna/1731 hrs**

**SANJIO EP-I**
**07.05.2025**
**REV JAISHANKAR - QATAR**

**External Affairs Minister Dr S Jaishankar today spoke with**

**his counterparts from countries including Spain, Germany, France and Japan and discussed India's firm response to cross border terrorism under Operation Sindoor.**

**He had a joint telecon with Foreign Minister of France, Jean-Noël Barrot and Foreign Minister of Germany, Jo Wadephul. The External Affairs Minister appreciated their solidarity and support in the wake of the Pahalgam terrorist attack and discussed ensuring zero tolerance for terrorism.**

He spoke to Prime Minister and Foreign Minister of Qatar, Mohammed bin Abdulrahman bin Jassim Al Thani. In a social media post, Dr Jaishankar said they discussed India’s targeted and measured response under Operation Sindoor to deter cross-border terrorism.

**The External Affairs Minister also spoke with his Spanish counterpart José Manuel Albares and discussed India’s firm and measured response to cross-border terrorism. Dr Jaishankar also held a telecon with with Japan's Foreign Minister Takeshi Iwaya.**
**He appreciated the strong condemnation of the Pahalgam terrorist attack and discussed India’s action against the cross-border terrorist infrastructure this morning.**

Meanwhile, envoys of Permanent and Non-Permanent Members of the United Nations Security Council, including France, China, Russia and others were briefed by the Ministry of External Affairs on Operation Sindoor this afternoon.

**<><>Suparna/1740 hrs**

**SB DP-I 07.05.2025**

**MODI - PREZ**

Prime Minister Narendra Modi met President Droupadi Murmu at Rashtrapati Bhavan this afternoon. The meeting came hours after India carried out Operation Sindoor at terror sites in Pakistan and Pakistan-occupied Jammu and Kashmir.

<><>DIPENDRA/1354 HRS

**SANJIO EP-I 07-05-2025**

**LOC-FIRING**

Pakistan Army Post initiated artillery firing and hit civillian areas in Poonch and Tangdhar of Jammu and Kashmir since yesterday night. Defence sources said, Fifteen civilians were killed and 43 others are injured under this attack. <<<>>>

**AKSHIT/1742**
**SANJIO** **EP-I**
**07.05.2025**
**NIA- PAHALGAM**

The National Investigation Agency (NIA) has appealed to all tourists, visitors and local people who might have any more information, photographs or videos relating to the Pahalgam terror attack on tourists to immediately share with it. In its appeal, NIA has urged all such people to call up the agency on mobile number 96 54 95 88 16 or on landline number - 011 24 36 88 00 and provide the details of the kind of information or inputs. NIA in a statement said that it has already taken possession of a sizeable number of photographs and videos showing various aspects of the attack and is examining the same. It has now decided to scale up its efforts even more intensely to ensure that no useful information or evidence is missed out in its investigation into the horrendous crime against humanity. The Agency added that tourists and other might have, advertently or inadvertently, seen, heard or clicked some relevant detail that could help NIA to unravel the conspiracy behind the unprecedented targeted attack. The NIA said that several photographs and videos are found to be in circulation on various social media platforms after the terrorist attack that killed 26 tourists and left several injured on 22nd of last month. The NIA added thq anti-terror agency plans to minutely go through all these, along with any other information that might be in possession of those who were in the area on or before the fateful day. NIA teams have been camping in Pahalgam to examine the attack site for evidence and have also been questioning the witnesses of the horrendous crime.

**<><> Diwaker/ 1806**